
# బృందావనం

— హిమబిందు



గోపికారాణి బి.ఎస్సి. ఫైనలియర్‌లో జాయిన్ అయింది ఆ వూరువచ్చి. తండ్రికి ట్రాన్స్‌ఫర్ కావటంతో ఆ వూరు వచ్చింది అక్కడ కాలేజీ ఉండటంతో అంతకుముందు హాస్టల్‌లో ఉండిచదువుకుంది. ఒక్కటే కూతురు కావడంతో ఆ వూళ్ళో కాలేజీ ఉండటంతో రామారావు గారు తీసుకొచ్చి చేర్పించారు. రామారావు గారు యు. డి. సి. ఒక ఆఫీసులో.

గోపికారాణి స్వతహాగా భయస్తురాలు. బయట గంభీరంగా ముభావంగా ఉంటుంది గాని ఇంట్లో చిన్న పిల్లలా ప్రవర్తిస్తుంది. తల్లిదండ్రులకు ప్రాణం కూతురంటే. గోపిక రోజూ కాలేజీకి వెళ్ళి రావటం ఇంటికి రాగానే శ్రద్ధగా చదువుకోవటం... ఆ తరవాత తండ్రీ, తనూ అదీ ఇదీ మాట్లాడుకోవటం నెలరోజులు గడిచాయి..

గోపిక బాగా చదువుతుంది. లెక్చరర్ ఏదైనా ప్రశ్న అడిగితే తడుముకోకుండా సమాధానం ఇస్తుంది. గోపిక అందమైనది. మధ్య తరగతి కుటుంబీకురాలు... ఏ విషయాన్నయినా నిశితంగా ఆలోచించి చక్కగా అర్థం చేసుకునే తెలివి ఉంది. క్లాసులో మిగతా లేడీస్‌కు గోపిక అంటే ఒక విధమైన ఈర్ష్య.

'ఏమిటి తాము రెండు సంవత్సరాలుగా చదువుతున్నా తమ మీద లేని ప్రత్యేకత, శ్రద్ధ ఆడ మీద చూపిస్తారా మగపిల్లలు... లెక్చరర్స్' అని.

"భారతీ! మీ దగ్గర జనరల్ నాలెడ్జ్ బుక్స్ ఉన్నాయని తెల్సింది. నాకో బుక్ ఇవ్వండి. చదివి ఇచ్చేస్తాను" అడిగింది గోపిక.

"నా దగ్గర లేవండీ. ఎవరన్నారో ఏమో మీతో" చిన్నగా నవ్వుతూ అంది. అవి ఇస్తే ఇంకా ఎక్కడ బాగు పడుతుందో అని భారతి భయం.

"మిస్! ఈ బుక్ కావాలంటే తీసుకోండి" వెనక్కు తిరిగింది— ఉదయ్‌బాబు.

"ఏంటిది? జనరల్ ఇంగ్లీషు... మీ శారా మరి?" అంది బుక్ తీసుకుంటూ దానిమీద పేరు చూస్తూ.


"సగం చదివాను. మీరు చదివి ఇవ్వండి.. తరవాత చదువుతాను. నాదే బుక్"

"ఒ...కె... ఆ భారతీ వెళ్తాను" అంటూ ముందుకు కదిలింది. ఏదో మాట్లాడుకుంటూ ఉదయ్, గోపిక కాలేజీ గేటు దాటారు.

"మీరు ఎక్కడ నుండి వచ్చారు ఈ కాలేజీకి?"

"అంటే ఈ వూరు ముఖంగాదనా మీరు అడగటం"

"నా...నా" అంది గాబరాగా.



జనపన్న ఫోటో— ఉదయభాస్కర్

"ఇక్కడికి టెన్ మైల్స్ ఉంటుందండీ."

"ఇంటికేనా?"

"ఆ ఇంటికే" మాట్లాడుకుంటూ బస్ స్టేజ్ దగ్గర నిలబడ్డారు. భారతి మనసు మపిలిపోయింది భారతితో మరో ముగ్గురు కలిసి వారికి దూరంగా నిలబడి మాట్లాడకో పాగారు. బస్ స్టేజి దగ్గరకు వచ్చి..

"హలో భారతీ" అంటూ వచ్చాడు మదన్ మోహన్.

"అరె... ఎప్పుడొచ్చారు" ఆనందంగా రెండు అంగల్లో అతని దగ్గరకు వచ్చింది.

"ఏమిటి విశేషాలు?"

'విశేషం' అని కాస్త ఆలోచించి—'అదిగో అదే' అంటూ ఉదయ్—గోపికను వేలితో చూపించింది.

"ఎవరు?" అన్నాడు కాలర్ సవరించు కుంటూ.

"ఈ మదనుడి కోపం బృందావనంలోకి అడుగు పెట్టిన గోపిక!" గుసగుసగా అంటూ కిలకిల నవ్వింది. బస్ వచ్చింది... అంతా ఎక్కారు. భారతి మదన్ ఆగిపోయారు. భారతి మదన్‌తో చాలా క్లోజ్‌గా ఉంటుంది. ఉన్న ఇంటి పిల్ల, ఆమెను ఎవ్వరూ పట్టించుకోరు. మదన్‌కు రవుడీ అని పేరు కాలేజీలో. రవుడీ లాగానే ప్రవర్తిస్తూ ఉంటాడు. రకరకాల డ్రెస్ కుట్టించి పిటిలో ఇది ఫాషన్ అంటాడు. ఇదే ఆనందంగా గడిపే వయసు తనివి తీరా అనుభవించాలి అంటాడు. మదన్ లెక్చ రర్స్‌తో ఫ్రెండ్లీగా ఉంటాడు. వారితో కలిసి మాట్లాడుతుంటే అతను ఒక లెక్చరర్ లాగానే అనుకుంటారు. లెక్చరర్స్‌తో అదీ ఇదీ మాట్లాడి మార్క్స్ వేయించుకునే తెలివి ఉంది. చాలా తక్కువ చదువుతాడు. కానీ చదివినంతసేపు శ్రద్ధగా చదువు తాడు. బొటా బొటి మార్కులతో పాస్ అవుతూ ఉంటాడు. కొద్దిగా లెక్చరర్స్ సహాయం ఉంటుంది డిగ్రీ కాగానే అన్నయ్య లాగా తనూ బిజినెస్‌లో పడిపోయేవాడే. ఏదో పదిమందికి తనూ ఒక గ్రాడ్యుయేట్ అని చెప్పుకోటానికే తను చదివేది.

భారతి, మదన్ పెలవల గురించి, వారి గురించి వీరి గురించి మాట్లాడకున్నారు కాలేజీ గ్రౌండ్‌లో ఉన్న గార్డెన్‌లో కూర్చుని.

'బ్యూటీఫుల్ డాల్' అన్నాడు గోపిక గురించి వన్నే!

"ఆ... కనబడటానికే.. బుద్ధి... స్వార్థం... అమాయలెక్కువ."

"నిజమా?"

"అదో... ఆ పుస్తకాల పురుగును పట్టిందిగా" ఈసడింపుగా అంది.

"భారతీ! చిన్నమాట అంటావు కోపం తెచ్చు కోవుగా... ఆ అమ్మాయి అలాంటిది గాబట్టే వాడు వచ్చాడు. నేను రౌడీని... మరి నా ఫ్రెండ్ షిప్ చేస్తూ నా చుట్టూ తిరుగుతున్న నువ్వు?"

"తిరగడం తప్పా!"

"ఒక విధంగా తప్పే. నేను మగవాడిని. నన్నూ ఆప్యాయంగా చూసే వాళ్ళున్నారే అని అనుకుంటూ నీతో గడుపుతుంటాను. నీకు చదువు బోర్, కాంటీన్, ఆటలు, ముచ్చట్లు, పిక్నిక్‌లు ఇష్టం. వాటికి ఎవరో ఒకరు అవసరం. ఆడపిల్లలయితే థ్రిల్ ఉండదు. అందుకే నన్ను వాడుకుంటున్నావ్. నాకు సరదా గావాలి. అందుకే నిన్ను వాడుకుంటున్నాం కానీ ఇద్దరం బయటపడం"

"అయితే"

"మరీ నన్ను అంత చెడుగా అనుకోకు. ఈ మదన్‌గాడు చెడిపోయిన వాళ్ళ దగ్గరికే వెళ్తాడు గాని మంచివాళ్ళని చెడుగా మార్చడు."

"అయితే... నేనుచెడిపోయిన ఆడదాన్నా?" రోషంగా అడిగింది.

"చెడిపోవటం అంటే కారెక్టర్ పోతే నేనా? బుద్ధి కాస్త తారుమారయితే చెడిపోవటం గాదా మనకు తెలియక పోయినా ఒకరి మీద అభాండం వేయటం అంటే చెడిపోవటం గాదా? ఇలా మాట్లాడుకుంటుంటే చాలా టైం అవుతుంది... ● ఒకసారి ప్రిన్సిపాల్ గారిని కలిసి వస్తాను... ఉంటావా? వెళ్తావా?" అన్నాడు లేస్తూ.

"కలిసే వెళ్దాం...రా..." చకచక వెళ్ళిపోయాడు మదన్... ప్రిన్సిపాల్ రూం వైపు.

'మదన్ బయటకు రవుడీ... చెడుగా ప్రవ ర్తిస్తాడు అనుకునేట్టుంటాడు. కానీ గొంతు విప్పితే నీతులు. తనతో సరదాగా ఉంటాడు... మాటల వర కేనా? తనకు స్వాతంత్ర్యం ఉంది ఇంటబయట. అది వినియోగించుకోడు మదన్. తను ఎంతవరకు ఉంటాడో అంతవరకే. కానీ ఇంకో రకంగా కూడా ప్రవర్తిస్తుంటాడు మనుషుల్ని బట్టి. ఇంకా ఉండేది సంవత్సరం. హాయిగా ఎంజాయ్ చేయక ఎందుకీ పిచ్చి ఆలోచనలు' అనుకుంటూ లేచింది భారతి.

● ● ●

ఉదయ్, గోపిక కంబైండ్ స్టడీ చేస్తున్నారు గోపిక ఇంట్లో. గోపిక తల్లిదండ్రులు ఆ అబ్బా యికి బుద్ధిమంతుడు అని సర్టిఫికెట్ ఇచ్చారు. చాలా ఫ్రెండ్లీగా ఉంటారు ఇద్దరూ. కాలేజీకి గూడా కలిసే వస్తుంటారు. ఎక్కువగా ఎప్పుడూ సబ్జెక్ట్స్ గురించి, బాగా చెప్పే లెక్చరర్స్ గురించి, జనరల్ నాలెడ్జ్ గురించి క్రొత్తగా చదివిన నవల్స్ గురించి మాట్లాడుకుంటారు. వాళ్ళ స్నేహితం స్టూడెంట్లు దృష్టిలోనే కాకుండా లెక్చరర్స్ దృష్టిలో కూడా పడింది.

ఉదయ్‌ది ఆడపిల్లల మనస్తత్వం. బుక్‌నాలెడ్జ్ ఉంది కాని నలుగురిలో ఒక విషయం గురించి వాదించ లేడు. మనసులో ఎన్నో ఆలోచనలు. గోపిక పరిచయం అయిన తరవాత ఆమెతో ఆమె ఎదురుగా మగవాడిలా ధైర్యంగా మాట్లాడే వాడు. అతనికి తెలిసిన విష యాలు తనకు తెలియవని కాబట్టే అతను మాట్లాడే టప్పుడు ముగ్ధురాలై ఎన్నో తెలియని విషయాలు తెలుసుకునేది.

ఒక రోజు వర్షం పడుతుంది. నిలబడి ఉంది బస్ స్టేజిలో. ఇంకా చాలా మంది ఉన్నారు. చీకటి పడింది. అంతా గ్రూపులుగా చేరి గూటిలో గువ్వల్లా కుకు కుంటూ మాట్లాడుకుంటున్నారు. మదన్ టీ తెప్పించాడు అందరికీ. గోపికకు ఇచ్చాడు మదన్.

"ఎందుకండీ?" మొహమాటంగా అంది.

"ఎందుకేమిటి బయట వర్షం. లోపల శరీరానికి చలి. ఇంకా లోపల ఉన్న మనసుకు కాస్త హాయి వేడివేడి టీ తాగితే. మీరు, రెండు నెలలయినా పరిచయం కాలేదు. అందుకే స్పెషల్‌గా ఇస్తు న్నాడు ఈ మదన్. లేకుంటే ఆ పిల్లవాడితోనే ఇప్పించేవాడిని" అన్నాడు 'టీ'లు తెచ్చిన పిల్లవాడిని చూపిస్తూ. చిరునవ్వుతో అందుకుని తాగింది. మదన్ కాంటీన్ లోకి వెళ్ళాడు పైసలు లేవు ఇస్తా అని చెప్పటానికి.

'అమ్మో. నాన్న ఎంత భయపడుతుంటారో?' 'ఈ బస్ ఎప్పుడు వస్తుందో రెండు మైళ్ళు నడవా లంటే ఎలా?'

అప్పుడే ఉదయ్ గొడుగు వేసుకుని వస్తున్నాడు కాలేజీ గేటు నుండి.

"హాయ్ ఉదయ్" కొంచెం పెద్దగా పిలిచింది. కువకువలాడే గువ్వలన్నీ కామ్‌గా అయిపోయాయి.

"రమ్మంటారా" రోడ్ మీద నిలబడే ఉన్నాడు. మౌనంగా తల వూపింది.

"గోపిక మదనుడు వెంట పడాలి గాని ఇదేమిటి వింత?"

"గోపికకు ఉదయించే సూర్యుడి మీద మోజు పుట్టిందట."

"మరి బృందావనం ఎక్కడ".

"వాళ్ళిల్లే బృందావనం. అతనేలే మురళీలవం". ఏమనుకున్నా డొకడు.

"నోట్సు మారిడి ఇంటి దాకా మారింది ఫ్రెండ్‌షిప్

"జనరల్ నాలెడ్జ్ బుక్ నుండి గొడుగు దాకా నచ్చింది స్నేహం." వ్యంగ్యంగా అంది భారతి. గోపిక కళ్ళల్లో నీళ్ళొచ్చాయి. 'తను ఏమీ అనలేదేం. ఏమన్నా అనాలంటే నోరు పెగలదేం. వెళ్ళాలా వద్దా.' ఏమయితే అదవుతుం దనుకుని ధైర్యం చేసింది. ఇక్కడ ఉంటే వీరికి భయపడే ఉన్నాను అనుకుంటే. ఏదో తప్పు వీరిద్దరి మధ్య ఉందని తప్పకుండా అనుకుంటారు. అలా అనుకునే అవకాశం ఎందుకు. తర్వాతి క్షణంలో అతని గొడుగు లోకి వెళ్ళిపోయింది.

"వెళ్ళిపోయిందా గోపిక. ఎలా వెళ్ళింది" అంటూ నవ్వాడు మదన్. చెప్పింది భారతి.

"మదన్ గోపిక కన్ను నీ మీద పడటం లేదేమిటి?

"నేను రౌడీని. అయినా ఆవిడ కన్ను నా మీద పడాలని నేను అనలేదే."

"మేముంటున్నాం భాయ్".

"అరేయ్! లేని పోనివి ఎందుకురా పుట్టిస్తారు. ఆ అమ్మాయికి అతను ఫ్రెండు. అంతే తను వెళ్ళింది. రేపు. ఇదే భారతి నాతో నా గొడుగులోనికి వస్తే మీరు ఒక్క మాటైనా అంటారురా?"

ఎవ్వరూ మాట్లాడ లేదు. ఇంతలో బస్ వచ్చింది. బిలబిలమంటూ ఎక్కారు. కొద్ది దూరం వచ్చేసరికి బస్ ఆపమంటే ఆగారు ఉదయ్, గోపిక. మదన్ బస్ ఆపించాడు. ఎక్కా రిద్దరూ.

'లవ్ బర్డ్స్' అన్నారు బస్‌లో నుండి ఎవరో.

"చిటపటా చినుకులా"

"జోహారు జోహారు ఈ వానకు."

"కురిసే కళ్ళలోనా."

"లోకు అంతా చూస్తారురా నా రాజ".


"ఏదో ఏదో అన్నది ఈ మసక మసక వెలుతురూ

"అమ్మాయే పుడుతుంది అచ్చం." అంటే చెంప చెళ్ళుమంది. పాట ఆగిపోయింది. మదన్ ఎర్రటి కళ్ళలో కిషోర్ ఎదురుగా నిలబడ్డాడు. 'ఇడియట్' పళ్ళు పటపట కొరికాడు.

"ఎందుకురా మీ బతుకులు. చేసే పన్లేమో ఇలాంటివి. రౌడీ అని పేరు వచ్చేదేమో నా లాంటి వాడికి."

"నా ఇష్టం. నువ్వెవడివ్ యూ" ముందు కొచ్చాడు కిషోర్. కిషోర్ మాట్లాడంతో మిగతా వారికి ధైర్యం వచ్చి కిషోర్ వైపు చేరారు. డ్రైవర్ బస్ ఆపు చేశాడు.

"ఇదిగో అబ్బాయిలూ. మీరు కొట్టుకుందాకా బస్ ఆపుతాను కాని కిందికి వెళ్ళి కొట్టుకుని రండి" అన్నాడు. మదన్‌కు నాలుగైదు దెబ్బలు పడ్డాయి. బయట వర్షం ఆగిపోయింది. బస్‌లో చిలికి చిలికి గాలి వాన ప్రారంభమయినట్లుంది. ఉదయ్ బిత్తర పోయి చూస్తూ నిలబడ్డాడు.



స్తంభ పరంపర

ఫోటో— ఉదయభాస్కర్

తను వారి మధ్యకు వెళ్ళాలంటే ధైర్యం చాలటం లేదు. మళ్ళీ కొట్ట బోతున్న మదన్ చేయి పట్టుకుంది పరుగున వెళ్ళి గోపిక. తెల్ల బోయాడు మదన్.

"ప్లీజ్ ఆగండి. ఏమిటండీ ఈ గొడవ. నా కోసం మీరు కొట్టుకోటం ఏమిటి? ఇది ఎంత దూరం పోతుందో తెలుసా."

"ఓ ఇప్పుడు బాగుంది. ఈడూ జోడూ మదనుడు గోపిక."

"అరేయ్". సింహం పిల్లలా దుముకు కురికి వాడి చెంపలు టపటప వాయించాడు. భారతి, గోపిక అతన్ని బలవంతంగా లాగి సీటు మీద కూర్చో బెట్టారు.

"ఇక స్టార్ట్ చేయనా. ఎవరు గెలిచారు?" గడ్డం కింద చేయి పట్టుకుని నింపాదిగా అడిగాడు డ్రైవర్. మదన్ సూటిగా చూశాడు. మరు క్షణం_అతని చేతిలోని బౌండ్ బుక్ అతని ముఖాన్ని ముద్దు పెట్టుకుంది.

"అబ్బా" అంటూ లేచాడు సీటులో నుండి డ్రైవర్.

"లేస్తే చస్తావ్. త్వరగా పోనీయ్" అంటూ వచ్చి డ్రైవర్ పక్కన నిలుచున్నాడు మదన్. మళ్ళీ కూర్చుని స్టార్ట్ చేశాడు బస్‌ను డ్రైవర్ దవడ ఎముక కోపంతో కదులుతుంటే. మదన్ నవ్వుకుంటూ వెనక్కు తిరిగి చూశాడు. గోపిక కళ్ళు తుడుచుకుంటుంది. భారతి ఆమె కేసి కోపంగా చూస్తుంది. ఏమనాలో తోచక. ముఖం తిప్పుకున్నాడు. చల్లటి గాలికి ప్రాణం హాయిగా అనిపించింది. క్రాప్ సవరించుకుంటూ సీటు మీద రెండు చేతులూ ఆనించి గ్లాస్ నుండి రోడ్ మీదికి చూడసాగాడు.

* * * *

తెల్లవారి వెళ్ళేసరికి గోడల నిండా పిచ్చి పిచ్చి వాక్యాలు వ్రాశారు ఎవరో.

ఉదయ్‌ను విడిచి పెట్టిన గోపిక అని వ్రాసి పక్కనే రెండు బొమ్మలు.

అతను చెట్టు కొమ్మ పట్టుకుని దిగులుగా ఉన్నట్లు, ఆమె దూరంగా వెళ్ళినట్లు.

మదన్ గోపికల ప్రణయం అని వ్రాసి దానిపక్కనే గోపిక ఒడిలో మదన్ బొమ్మ వేశారు. ఇలా రకరకాల బొమ్మలు. గోపిక అవి చూసి తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది. రెండు గంటల్లో నీట్‌గా అయ్యాయి గోడలు. ప్రిన్సిపాల్ పిలిచి అడిగాడు మదన్ని. ఉదయ్‌ని.

"మా ఇద్దరి మధ్య స్నేహం తప్ప మరేం లేదండీ". కన్నీళ్ళతో అన్నాడు ఉదయ్. పది నిమిషాలు మాట్లాడి పంపించాడు ఇద్దర్నీ. బయటకు రాగానే మదన్ అన్నాడు.

"మనవాడికి కావలసింది కన్నీళ్ళు కాదు భాయ్. కర్కశ హృదయం. అది ఉంటే రౌడీ అని పేరు పడినా సరే కాని అందరి నోళ్ళూ మూయించ వచ్చు. సాయంత్రం గోపిక గారింటికి వెళ్ళి రేపు కాలేజీకి రమ్మను" అంటూ భుజం తట్టాడు. వారం రోజులు గడిచాయి. వూరు వూరు తెలిసి పోయింది తెల్లారే విషయం.

యు. డి. సి. రామారావు గారి అమ్మాయి గోపిక చెడిపోయిందట. క్లాసులో నలభై మందికి ఈ విషయం తెలుసు. నలభై మందికి నలభై ఇళ్ళు. నలభై ఇళ్ళలో ఉన్న అందరికి తెలుస్తుంది. వారు వాళ్ళ ఫ్రెండ్స్ తోటి. బంధువుల తోటి. గుసగుసలు.


ఉన్నది గోరంత. అయింది కొండంత.

జరిగింది గోరంత. పుట్టింది కొండంత.

ఇంట్లో తల్లి తండ్రి తిట్టారు గోపికను. ఆ అబ్బాయితో ఫ్రెండ్‌షిప్ బంద్ చేయమన్నారు. అలాగే చేసింది.

అసలు కోపం మదన్ మీద అయితే దానికి కారకురాలు గోపిక అని వారి ఉక్రోషం. రామారావు పేపర్ చూస్తూంటే ఒక లెటర్ వచ్చింది.

మీ అమ్మాయి బృందావనంలో మదనుడి కోసం నిరీక్షిస్తుంది. చూడాలనుకుంటే పబ్లిక్‌గార్డెన్‌కు వెళ్ళి సందర్శించుకుని, ఇక చదువ లేక సుందరీ అని




లేకేసి చెప్పులు తొడుక్కొని గబగబా వెళ్ళిపోయాడు.

"చదువు బంద్ చేస్తారా. నీకేమన్నా పిచ్చా" అంటున్నాడు సురేష్.

"మీకు తెలియదు. ఇప్పటికే ఎంతో జరిగావుంది. మా నాన్నా ఎంత మంచివాళ్లో అంత కోపిష్టి. ఇంట్లో అమ్మా నాన్నా నన్ను పురుగును చూసినట్లు చూస్తున్నారు" అంటూ వెక్కిగానే ఏడిచింది గోపిక.

"గోపికా! ప్లీజ ధైర్యం తెచ్చుకోండి. ఇలాంటివి సహజం."

"ఈ సహజాలే లైవు లేకుండా చేసేవి."

"గోపికా ఇలారా". గర్జించాడు రాఘవరావు. వణుకుతున్న పాదాలతో లేచి నిలబడింది. రిక్షా పిలిచాడు రాఘవరావు. తండ్రి ఎక్కగానే ఎక్కింది గోపిక. సురేష్ మనసు వణికి పోయింది.

"ఆ సుకుమారిని ఎంత హింసిస్తారో కసాయి వాళ్ళు". సైకిల్ తీసుకుని అడ్డ త్రోవన వాళ్ళ ఇంటి ముందుకు చేరాడు రిక్షా రాక ముందే. రిక్షా ఆగింది. దిగారిద్దరూ. కూతుర్ని రెక్క పట్టుకొని ఈడ్చుకు పోతున్న రాఘవరావు ఆగాడు.

"సార్! సంస్కారం ఉన్న మీరు ఇదేమిటి?"

"యూ ఇడియట్. మరో మాట వచ్చిందంటే నాలిక చీల్చేస్తాను" అంటూ కూతుర్ని లోపలికి లాగి తలుపులు మూశాడు ధడాలున. తలుపుకు అడ్డంగా ఉన్న చేయి కస్సున నలిగిపోయింది. "అమ్మా" అంటూ బయటకు లాక్కున్నాడు.

" 'అదికాదు నాన్నా. నేను చెప్పేది వినండి నాన్నా."

"ఇంకేం వినమంటావే నన్ను. నా కడుపున ఇంత పాపిష్టిదానివి పుట్టావేమో. నా పరువు పోగొట్టావు కదవే" చెళ్ళు చెళ్ళుమనే దెబ్బలు. ఏడుస్తున్న గోపిక గొంతు వినలేక వెనక్కి తిప్పి సైకిల్ తీసుకుని బయలుదేరాడు. వోడిపోయిన సైనికునిలా ఉంది అతని ముఖం.

స్టాఫ్‌రూమ్‌లోకి వెళ్ళబోయి ఆగాడు సురేష్.

"ఆడపిల్లలకు ఒక పద్ధతి అనేది ఉండాలండీ". కెమిస్ట్రీ లెక్చరర్.

"ఈ రోజుల్లో మరీ ఘోరంగా తయారయ్యారండి. మా కాలేజీలో ఏవో చిన్న చిన్న గొడవలే కాని మరీ ఇంత గలీజుగా ఎప్పుడూ జరగలేదు." బోటనీ లెక్చరర్ బుక్ చదువుతూనే అన్నాడు.

"ఏదైనా తల్లితండ్రుల పెంపకంలో ఉంటుంది" ఇంగ్లీషు లెక్చరర్ కామెంటు.

"మరీ అదేం స్నేహమండీ. నేనూ చూశాను. ఎక్కడా వాళ్ళిద్దరే."

"ఆ పిల్ల మంచిది కాదట లెండి. హాస్టల్‌లో గడిపి వచ్చింది. అక్కడ ఇంతకన్నా బిగ్ హెడ్‌గానే ఉండేదట. ముఖం అలా అమాయకమే కాని 'చాలా' అట."

"అలాగా.- ఎవరన్నారు."

"ఇలాంటివి అగుతాయ్ సార్. మా మిసెస్ చెల్లెలు ఈవిడ సిటీలో క్లాస్‌మేట్స్. రాత్రి మా మిసెస్ అన్నది నాతో, మా సరదాలు చెప్పిందట."

సురేష్ బుర్ర వేడెక్కి పోయింది.

కంచే చేను మేస్తే అన్నట్లు. 'పిల్లే ఇలా అనుకుంటుంటే పరుగులంతీసే రక్తం గల స్టూడెంట్సు ఏమను కుంటారు'. లోపలికి వెళ్ళాడు.

"ఏమిటోయ్" బోటనీ లెక్చరర్ అడిగాడు.

"ప్రాక్టికల్ క్లాసు ఉందా? తీసుకుంటారా?" నిర్లక్ష్యంగా అడిగాడు.

"వస్తా వెళ్ళు." విసుగ్గా అన్నాడు.

"పది నిమిషాలు లేటుఅయింది అందుకే వచ్చాను' అంటూ వెళ్ళిపోయాడు.

- 'ఎంత ఇంట్రెస్టు వీళ్ళకి. క్లాసుకు రాకుండా ఆ అమ్మాయి గురించి వ్యాఖ్యానాలు. ఏదైనా అలో చిస్తున్నారంటూ. ఛీఛీ. వాళ్ళు లెక్చరర్స్. గౌరవనీయులు. పుకార్లు పుకార్లు. ఆవిడ చెల్లెలు చెప్పే ఆవిడ భర్తతో చెప్పటం. అది లెక్చరర్స్‌కు పాకటం. వారి వారి భార్యలకు పాకటం. రేపు మా పూళ్ళ కాలేజీలో అంటూ వాళ్ళ పుట్టిళ్ళ ల్లోకి పాకటం. ఆ తరవాత పిల్లల్ని కొత్తమ్మల్ని కాలేజీలో చదివే వారుంటే కాలేజీల్లోకి పాకటం. ఛీ ఛీ. ఎవగని మనుషులు. రూమ్‌లోకి వెళ్ళేసరికి తల దించుకుని బుక్ మీద పెరితో వ్రాస్తుంది గోపిక. సురేష్ మనసు విప్పుక్కుమంది.

పుకార్లు గాసిపింగా మనుషుల్ని ఎంత దెబ్బ తీస్తాయ్. ఎలా తయారయింది గోపిక. ఎప్పుడే తక్కువగా మాట్లాడే గోపిక మరీ మౌనంగా అయిపోయింది. స్టూడెంట్సు, లెక్చరర్స్ కామెంట్సు చేసుకుంటూనే ఉన్నారు. ఉదయ్, సురేష్, గోపిక గురించి.

* * * *

రాఘవరావు గోపికకు సంబంధాలు చూడసాగాడు. త్వరలో పెళ్ళి చేయాలి అని గట్టిగా నిర్ణయించుకున్నాడు. ఒక సంబంధం తెచ్చాడు. పెళ్ళి చూపులు జరిగాయి. పెళ్ళి లెటర్ వ్రాశారు. పెళ్ళి కొడుకు అమ్మాయి నచ్చింది అని సంతృప్తితో ఉన్నారు. దానికే సంబరపడిపోయాడు రాఘవరావు. నిర్లిప్తంగా నవ్వుకుంది గోపిక.

లెటర్ వచ్చింది. చెడి పోయిన అమ్మాయిని మా కంట గడదా మనుకున్నారా? అందుకే చిన్న నాటి ఇతర వేలు ఇస్తామన్నది. రెండే వాక్యాలు. రాఘవరావు తల తిరిగి పోయింది. కళ్ళకు నీళ్ళొచ్చాయి.

'తను ఎంత కష్టపడి కూడబెట్టాడు ఆ డబ్బును ఒక్కతే కూతురు. మంచి సంబంధం చేయాలను కున్నాడు. అందుకని. ఏమిలేని తను ఇరవై వేలు ఇవ్వటం అంటే తన కూతురు చేసిన తప్పును కప్పి పుచ్చటానికి ఇస్తున్నట్టే?' గోపిక కాలేజి నుండి వచ్చింది. తండ్రిని, చేతిలో లెటర్‌ను కన్నీళ్ళను చూసి గుండె తరుక్కుపోయింది.

"బ్రహ్మాండం కదా?" వెంపాదిగా అడిగాడు.

"పెళ్ళిపెట్టు కన్నెర కదా" మళ్ళీ అడిగాడు.

"నాన్నా". వేటగాడి బాణాన్ని ఎలా బయటకు గుంజాలా అని విలవిల లాడే పక్షిలా చూసింది.

"ఛీ. ఆ మాటనే నమ్మానే. నా కూతురుకి ఏం తెలుసు. అమాయకం. అనుకున్నానే."

"నాన్నా" అరిచింది.

"ఎందుకే అరుస్తావ్. నిన్న పేరంటానికి వెళితే మీ లెక్చరర్స్ భార్యలు గుస గుస లాడుకుంటున్నారు. ఇదే నే వయితే ఎరికి చడేసేదాన్ని అని ఒకరు. కాలేజీకి బంద్ చేయించేదాన్ని అని మరొకరు. పెళ్ళి చేయక ఈ చదువెందుకు అని మరొకరు. నా ప్రాణం చచ్చి పోయిందే. నీ కేం. హాయిగా తిరుగుతున్నావు మేము చస్తూ, స్వేచ్ఛ ఇచ్చినందుకు నాకే బుద్ధి చెప్పావ్" గయ్యిన అరిచింది సుందరమ్మ గోపిక తల్లి.

అమ్మా! మీ రిచ్చిన స్వేచ్ఛను అపురూపంగా చూసుకున్నానే కాని అన్యాయంగా వాడుకో లేదమ్మా. అని చెప్పాలనిపించింది. కానీ గొంతులో మాటలు

తిరుగుతున్న బాధ. కళ్ళలో నుండి తిరుగుతున్న కన్నీళ్ళ నూటను బయటకు రానీయకుండా చేశాయి.

"ఇక దీనికి పెళ్ళి కాదు. ఎందుకో గాని ఏది చెడు రాదే నా ప్రాణాలు ఇలా తీయకపోతే. పోనీ నా ప్రాణాలు తీసి నీ తిరుగుడు నువ్వు తిరుగు. అప్పుడు నిన్ను అనువు, అడ్డంగా పెట్టేవారు ఎవరూ ఉండరు."

"నాన్నా."

"ఏ. దరిద్రపుదానా! నీ ముఖం చూస్తేనే పాపం.పో". ఏడుస్తూ గదిలోకి వెళ్ళింది.

ఎంతో ప్రేమగా చూసుకునే నాన్నా ఎలా అంటు న్నాడు. నా ఇంటి లక్ష్మిని అనే నాన్న. నా ముఖం చూస్తేనే దరిద్రం అంటున్నాడు. ఇందులో వాళ్ళ తప్పేమీ లేదు. ఆ పుకార్లు కన్న తల్లిదండ్రులనే నమ్మించే అంత పటిష్ఠంగా ఉన్నాయి. ఆలోచించి లేచి నిలబడింది. చెప్పులు వేసుకుని బయలుదేరింది.

"ఎక్కడికి" గద్దించి తల్లి.

"చావటానికి కాదులే" అంది గోపిక. తండ్రి లేదు అక్కడ.

"నాకు అంత అదృష్టం కూడానా." ఈసడింపుగా అంది సుందరమ్మ. గోపిక కళ్ళ నిండా నీళ్ళూరాయి. కిషోర్ ఇంటికి వెళ్ళింది. రెండు నిమిషాలు మాట్లాడి అసలు విషయం తెలిగింది.


"కిషోర్! ఎవరికిలాంటి పుకారు పుట్టించావ్?"

"నేనా. భలే బాగుంది నాతో భాను అన్నాడు."

భాను ఇంటికి వెళ్ళింది. నాతో విజయ్ అన్నాడు. విజయ్ ఇంటికి వెళ్ళింది నాతో మేరీ అంది. మేరీ ఇంటికి వెళ్ళింది. నాతో ఖాదర్ అన్నాడు. ఖాదర్ ఇంటికి వెళ్ళింది. నాతో ప్రదీప్ అన్నాడు. ప్రదీప్ ఇంటికి వెళ్ళింది. నాతో భారతి. భారతి ఇంటికి వెళ్ళింది నాతో సురేన్ అన్నాడు. సురేన్ ఇంటికి వెళ్ళింది. అంతా విని పక పకా నవ్వాడు సురేన్.

"పిచ్చిదానా! నువ్వు నమ్ముతున్నావా? నేనంటే భారతికి ఇష్టం. అమెతో చనువు తగ్గించాను. అందుకే నా మీద చెప్పింది. నేను ముందే వివరాలు చెప్పాలే. ఎందుకంటే నాకు ఎవ్వరూ చెప్పలేదు పుకారు గురించి. గోడ తప్పు. పోనీ నీవు ఇప్పుడు గోడలని అడుగుతావా? పుకారు ఎక్కడ పుట్టిందో అని తెల్సుకోవాలని బయల్దేరావా? అనాధ శరణాలయంలో పెరిగే పిల్లవాడు నా అమ్మను చూసుకోవాలి అని బయల్దేరినట్లుగానే వుంది. నేను అంటాను. పోనీ నీవు అంటావు ఫలానా సురేన్ మంచివాడు కాదని. ఇంకొకామె దాని కింకో మాట చేరుస్తుంది. అతను రౌడీ అని. ఇంకొకతను నాలుగు మాటలు చేరుస్తాడు. అతను ఒక అమ్మాయితో లాడ్జింగ్‌లో గడిపి వచ్చాడట. ఆ నాలుగు మూలోకతని దగ్గర ఎనిమిది అవుతాయి. అదో పెద్ద కథలా తయారవుతుంది. పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు. ఇంకొద్ది రోజుల్లో అవే మాసిపోతాయి. ఇంటికెళ్ళు. పిచ్చి పిల్ల." వోదార్పుగా అన్నాడు.

"అవును. జీవితమే మాసిపోతుంది. నాది నే వేగిరా మసి చేసుకుంటావు." వెక్కి వెక్కి ఏడిచింది. సురేన్ బుజ్జగించి కళ్ళు తుడిచి, మంచి నీళ్ళు తాగించి ధైర్యం చెప్పాడు.




"పిచ్చి పిచ్చి పనులు చేయనని మాట ఇవ్వు" అంటూ చేయి చాచాడు. ఆ చేతిలో చేయి వేసి వెక్కి వెక్కి ఏడిచింది. వోదార్పుగా భుజం తట్టి కళ్ళు తుడుచుకున్నాడు సురేన్. వెళ్ళిపోయింది గోపిక.

*  *  *  *

తెల్లవారుతూనే ఘోరమైన వార్త. గోపిక చనిపోయిందని.

"ఎలా. ఎలా" గుసగుసలు.

"వాళ్ళ ఇంట్లో మెయిన్ చెడిపోయిందట. బాగు చేద్దామని చూసిందట. షాక్ కొట్టిందట."

"అంతే నంటావా? లేకుంటే కావాలని"

"మన కెందుకులే పూరుకో.

"పాపం. ఆ తల్లి తండ్రీ ఏడుస్తుంటే గుండె తరుక్కుపోతుంది." ఎన్నో ఎన్నెన్నో మాటలు. వ్యాఖ్యానాలు. సురేన్ దాన్ని తట్టుకు పోయాడు నిన్న సాయంత్రం తన చేతిలో చేయి వేసి వెళ్ళిన గోపిక. ఆ రోజు సురేన్ కాలేజీకి రాలేదు ... వచ్చాడు. "... నాయనా" అంటూ సుందరమ్మ ఏడుస్తూనే ... ంది. ఆ రోజు కాలేజీ శెలవు ఇచ్చారు. అంతా రెండు నిమిషాలు మౌనంగా ఉన్నారు. స్టూడెంట్సు, లెక్చరర్స్ ప్రతి ఒక్కరూ గోపిక దెడ్‌బాడీని చూసి వెళ్ళి పోయారు. తలా ఒక తీరుగా కామెంటు చేస్తున్నారు. అందమైన గోపిక కట్టెల్లో ఒక కట్టెగా అయిపోయి మంటల్లో బూడిద అయిపోయింది. ఆ సాయంత్రం కొంతమంది స్టూడెంట్సు సినిమాకి వెళితే మరి కొంత మంది ఈ రోజు ఎలాగూ శలవే అని పిక్నిక్ ప్రోగ్రామ్ వేసుకున్నారు. బాధ పడే వారు ఉన్నారు కాని బహు కొద్దిమంది. రెండు రోజులు గడిచాయి. సురేన్, ఉదయ్ ముఖాల్లో విషాదఛాయలు ఏ మాత్రం లేవు. భారతి సురేన్‌తో ముభావంగా ఉంటుంది. కాలేజీలో గోపిక ఫోటో పెద్దదిగా ఎన్‌లార్జి చేయించుకుని ఫ్రేమ్ కట్టించి తీసుకొచ్చాడు సురేన్. స్టాఫ్ రూమ్ ముందుకొచ్చి ఆగాడు ఉదయ్ కలిసి. ఉదయ్ ఫోటో చూస్తుంటే సురేన్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఉదయ్ భుజాన్ని వోదార్పుగా నొక్కాడు.

"నా వల్ల. నా వల్ల ఎంత ఘోరం జరిగిపోయింది సురేన్. నా వల్లనేగా గోపిక చనిపోయింది" సురేన్ భుజం మీద వాలి మెల్లగా ఏడిచాడు.

"నీ వల్ల కాదు ఉదయ్! ఆడ మగ స్నేహం చేస్తే అనుమానాలు అంట కట్టే ఈ సమాజం ఆమెను చంపింది. ప్లీజ్ పూరుకో. ధైర్యంగా ఉండాలి."

"చనిపోయి హాయిగా శ్రమ లేకుండా చేసుకుంది. పాపం ఆ తల్లి తండ్రీ ఎంత ఏడుస్తున్నారో." ఉదయ్‌ని పంపి ఫోటోతో గుమ్మంలోకి వచ్చాడు.

"ఉంటే మీరు ఏడుస్తున్నారుగా అంటుంటే పోయింది" శాంతంగా అన్నాడు.

"మిస్టర్ సురేన్!" కోపంగా లేచాడు ఫిజిక్స్ లెక్చరర్.

"మిస్టర్ వరకురాములయ్యా! నీ అవతారం చూపించాలిసింది ఇలాంటి వాటికి గాదు. జరుగుతున్న ఘోరాలను ఆపు చేయటానికి. పుట్టించే పుకార్లను అరికట్టటాని కయితే బాగుంటుంది.

"సురేన్! ఎక్కువగా మాట్లాడుతున్నావ్." అరిచాడు కెమిస్ట్రీ లెక్చరర్.

"అవును. ఏదైనా మంచి, నిజం మాట్లాడితే, ఎక్కువగా మాట్లాడితే. మీరు చెప్పిందే వేదవాక్కు అవాలి. మీకు అడుగడుగునా మడుగులు వత్తాలి. ఎందుకంటే మా భవిష్యత్తు మీ చేతుల్లో (ప్రాక్టికల్స్ మార్కులు) అని తెలుసు గనుక. బయట విషయాలకు మార్కులకు ముడిపెడతారు. అందుకు కాదు మేము భయపడేది. డబ్బున్న వాళ్ళకి లేని వాళ్ళకి ఎంత తేడా చూపిస్తారు మీరు. ముఖాలు చూసి మార్కులు వేయరా మీరు. మీరు ఒకనాడు ఇలా చదివిన వాళ్ళే. కానీ ఇప్పుడు స్టూడెంట్సు ఇలా చేస్తారేం. మేము లెక్చరర్స్ అయితే ఇలా ప్రవర్తించం అనుకుంటాం కాని. మారుతారా."

"చాలించేం. మీరు అంతేగా లేవు."



విడిగె ....

ఫోటో— వై. సావిత్రి

"అదే తేడా. అలా మేము కాము అని చెప్పినా మీరు నమ్మరు. అయినా నేను ఎన్ని సార్లు నేయించు కోలే నార్మ్యలు. రేపు నాకు సార్క్యూ కట్. సరి ఇన్ని ఉన్నాను కదా? అయినా నేను బాధ పడను."

"సార్! గోపికారాణి చనిపోయిందట" అప్పుడే వచ్చిన ఇంగ్లీష్ లెక్చరర్ ఆశ్చర్యపోతూ అన్నాడు.

"నాకు తెలుసు సార్."

"నేను వూరికి వెళ్ళానయ్యా."

"తల్లి తండ్రులు బాగా మెడికల్సు కనుక్కి. పుకార్లు పుట్టించారు. చనిపోయింది. అయినా ఎందుకు సార్! ఇలా పుట్టిస్తారు?

"ఇదేనోయ్ అర్థం కానిది. ప్చ్. సారం" అంటూ బుక్ టేబిల్ మీద పడేసి కుర్చీలో కూర్చున్నాడు.

"సరి అవేటప్పుడు అర్థం ఉన్నదా లేదా అవి అనుకుని అంటారా సార్?"

"న. ద. . ప్."

ఉదయ్ కళ్ళు ఎర్రగా అయ్యాయి. మనిషి ఆవేశంతో వూగిపోతున్నాడు. నాలుగడుగులు ముందుకి వేశారు.

"ఒక రోజు నేను క్లాసు ఉందా లేదా అని అడగటానికి వచ్చాను. మీరే కూర్చుంటున్నారు అప్పుడు. చిన్న పిల్లగాడు లే గాని ఇంత ఘోరంగా ఎప్పుడూ జరగలేదనుకున్నారు. అసలు అంత ఘోరం ఎందుకు జరుగుతుంది. ఆ ఘోరాన్ని మీరు జరిపిస్తున్నారని మీలో ఒక్కరైనా ఆలోచించారా. పైగా స్టూడెంట్సు కంటే ఎక్కువగా ప్రవర్తించారు.

"హాస్టల్లో గడిపి వచ్చిందన్నారు. హాస్టల్లో ఉన్నంత మాత్రాన చెడిపోయినట్లే నా అర్థం? ఒక్కడ ఇంత కన్నా బిగ్ హెడ్ ఉన్నారు. మీరు చూశారా? మీరా ఎందుకలా పుట్టించారు. వాళ్ళ నాన్నగారు ఉన్నారట హాస్టలులో ఎలా గడిపినా ఎవి. ఇది మీ దగ్గర నుండి పుట్టింది కాదా? ఈ విషయం స్టూడెంట్సుకు తెలిసింది మీరు కాదా? మీ మిసెస్ చెల్లెలు మీతో చెపితే ఎవి వీళ్ళందరితో. బేష్. ఇలాంటి వాటి వలనే గొప్ప కుమారులుగా తయారయేది. ఆ పుకారు మీ దగ్గర నుండేగా పుట్టించి గోపికను చంపి వేశారు."

"మేము. . ."

"మీ లెక్చరర్లే కాదు. స్టూడెంట్సుతో కలిపి మీరు. గోపిక చనిపోవటానికి మీరూ కొంత కారణం. కదటారా? మీ చెల్లెళ్ళకో. మీ కూతుళ్ళకో. ఇంతకన్నా ఘోరంగా జరగాలి. అప్పుడు కాని మూసుకు పోయిన మీ డిపార్ట్మెంట్సు కళ్ళు తెరవ్వు. అధికారం, ఆజ్ఞలు. ఆదేశన్నా గొప్ప. మీ ఎదురుగా మీరు అనేవే బిరుదులు. వాడు లేడు అదే బట్ట తలోడు ఎనో. వాడు లేదా గుండ్రని గొడ్డలి ఎనో చెవుల పిల్లి ఎనో. ఇలా పేర్లు ఎందుకు అనుకోవాలి? మేము ఇలా అనుకో. టానికి మీ ప్రవర్తనలో లోపం లేదనటారా? నేను వెళ్ళగానే అనుకుంటారు. వీటికి సాగరు సరీ ఎక్కువయింది. వీటిని కట్ చేసి పారెయ్యాలని. అయినా భయం లేదు. తెగించుకునే వచ్చాను అడుగుదామని. కృష్ణమూర్తిగారు వారగా లెక్చరర్ అంటే. వారు పట్టించుకోరు. తన క్లాసేదో తన సబ్జెక్టు ఏదో అంతవరకే ఇంతవరకు మీ రంతా నాట్లాడారు. వారు ఒక్కమాటన్నా అన్నారా? బయటకు వెళ్ళి డల్ అంటారు. భార్యకు భయపడతారు అంటారు. ఇన్ని మీ నోటి నుండి నేను విన్నాను అందుకే అడగలుగుతున్నాను. నేను ఇలా అన్నా ఆయన అనుకోరు. ఆయన పాలసీ ఒక్కటే అనుకోని వారికి ఎటెనురదవెక్కువ. లెక్చరర్స్ అంటే స్టూడెంట్సుకు ఉండాలిసింది భయం కాకపోయినా గౌరవం. అది మీ చేతులారా మీరే పోగొట్టుకుంటున్నారు. మిమ్మల్ని చెడు ఆకర్షించినంత త్వరగా మంచి ఆకర్షించదు. మీ బతుకులే ఇంత. స్టూడెంటులా అయిపోయి స్టూడెంట్సుతో కలిసి స్టూడెంట్సు భవిష్యత్తు నాశనంగా టానికి కారకు లవుతున్నారు.'

"పిచ్చి పిచ్చిగా వాగితే ప్రిన్సిపాల్కు రిపోర్టు చేయవలసి వస్తుంది" బెదిరించాడు ఫిజిక్స్ లెక్చరర్.

"ఏం మీకు శక్తి లేకనా ఒక్కడి దాకా. ఆయనే మంచివాడయితే ఈ కాలేజీ ఎందుకిలా తగల బడుతుంది. ఇది లెక్చరర్స్ స్టాఫు కాదు. రాబందుల స్టాఫు అంతా మీకు హెడ్. అతనే మంచి వాడయితే నేనే చెప్పేవాడిని ముందుగా మీరు అన్నవన్నీ. కాని నమ్మడు. అతను మీ చేతిలో మనిషి. ఫలితం నా ఫ్యూచర్ నాశనం. మీ రేం చేసుకున్నా నాకు భయం లేదు." అంటూ వెనక్కు తిరిగి నడిచాడు వినయంగా తెల్లబోయి చూస్తున్న ప్రిన్సిపాల్ను తోసుకుంటూ. ఫోటోతో ఉదయ్ ఎదుర య్యాడు.

"ఇదేమిటి. స్టాఫు రూమ్ లోనో, ప్రిన్సిపాల్ రూమ్ లోనో పెడతానన్నావుగా."

"అలాంటి రాబందుల మధ్య ఈ రాజహంసిక ఎందుకు చెప్పు. నా ఇంట్లో పెట్టుకుంటాను."

"న. . .ద. . .ప్. . ."

"ఉదయ్! ఒకటి అడుగుతా ఉబగ్రం లేకుండా చెబుతావా? గోపికను ప్రేమించావా?"

"గోపిక నాకు స్నేహితురాలు—అంతే మదన్. గోపిక మీద ప్రమాణం చేసి చెబుతున్నాను."

"అంత మాట ఎందుకులే ఉదయ్. ఈ రోజు క్లాసుకు రాలేను. వెళతా."

"ఆడ మగ స్నేహం చేస్తే ఎలా పుట్టిస్తారు పుకార్లు" అర్థం కాని ప్రశ్న లాగా అనిపిస్తుంటే క్లాసు వైపు నడిచాడు ఉదయు.

'గోపికా! నేను ప్రేమించాను. కానీ నేను రౌడీని. నన్ను ఇష్టపడతావా? అందుకే చెప్పలేక పోయాను. అందుకే ఉదయ్ను అడిగి ఆ కాస్త అనుమానం తీర్చుకున్నాను. నా హృదయమే నీకు బృందావనం గోపికా. అందులో నా కోసం ఎదురుచూస్తూనే ఉండు. నిన్ను కలుసుకుంటాను కలల్లో అనుకుంటూ ఫోటో గుండెకు హత్తుకున్నాడు. అతని కళ్ళు కన్నీళ్ళతో మసకబారుతుంటే కాలేజీ గేటు దాటాడు మదన్. *